

# దొంగలో దొంగ

కోటయ్య తారు రోడ్డుమీద నడుస్తున్నాడు. నల్లటి తారురోడ్డు, వెన్నెల పూతలో కోటయ్య శరీరపు నిగారింపు సంతరించుకుంటోంది.

కోటయ్య కండలు తిరిగిన దొంగ. ఆ సంగతి అతగాడి తుమ్మచెక్క రంగు, బలిసిన కండరాలు చూస్తే విదితమయ్యే విషయం.

నడుస్తున్నవాడల్లా తన శరీర దృఢత్వాన్ని మధ్య మధ్య పరిశీలనగా చూసుకుంటున్నాడు. హుందాగా నడుస్తున్నాడు.

అతను ఇంకా పొలాల పరిసరాలు దాటలేదు. దూరాన చేల గట్టుమీద కొబ్బరిచెట్లు భగవంతుడి భవన ప్రాకార మేమా అన్నట్టుగ్గా నిలుచున్నాయి, చల్లగా వీచే గాలికి మెల్లగా కదుల్తూ. కోటయ్యకు అంతటి చక్కని భావన కలగలేదు. ఎంతటి పిచ్చుక గ్రాప్పు సొంపులకు వచ్చే ఎక్స్‌ట్రాలుగా ఆలోచనలు ఆ పాత్రల పరాలు. ఎంత పెద్దవి అంత గాలి అన్నట్టు ఎంత బుర్రకు అంత ఊహ. రెమ్మలుగా, కొమ్మలుగా వృద్ధి అయితే చెట్టుగాలి విస్తారంగా ఉంటుందేమో? ఏనాటిపుడే మొదటకు మరొక మానుపుడి మేర ఊతి ఇవ్వగలిగితే అది అలా స్పందించిపోతుంది. ఈ వ్యాఖ్యానంపులో తను మంత కూడా అధికోక్తి లేదు.

కోటయ్య నడిచి నడిచి అంతవరకూ దూరంలో కనిపిస్తూ వచ్చిన ఊరు దగ్గరకు చేరుకున్నాడు.

'అదిగో, అది హెడ్మాస్టరుగారి ఇల్లు' అనుకున్నాడు కోటయ్య. ఆ ఊరంతా పరిచితం కోటయ్యకి, అతను ఒక పేరుమోసిన దొంగ కనుక.

ఒక వీధిలోకి వచ్చాడు. నడుస్తున్నాడు.

'అదిగో, అది డాక్టరుగారి బంగళా. వెనక అరుగుతో తాటిచెట్టు గుర్తు.

'అది రిజిస్ట్రారుగారి మేడ! ఈ పొడుగాటి గోడలు ఎత్తు అవరోధాలను దూకటం కష్టం. సాహసం చేసినందుకుని ఇరుకుపడటం మహా కష్టం. అటువంటి సందె

ఎవరి మనసులో ఏముందో ఎవరికి తెలుసు? చేసినవారు ఎవరైనా, వారి అంతర్యం ఎలాంటిదైనా మంచి మంచే; చెడు కాదు. ఏ కారణం చేతనైనా భగవన్నామస్మరణం చేసిన వాడికి సద్గతి లభిస్తుందని పలువురు విశ్వసించడం అందుకే సబబుగా కనిపిస్తుంది.

ధైర్యం ఉన్న మనిషికే ఒళ్లు వణుకుతుంది. ఇంకోసా? ఓ...!

'ఇది...ఇది...ఇదెవరిల్లూ? ఆ, ఆ....పూజారి మాధవశాస్త్రుల్ల ఇల్లు....ఇల్లీ వెనగ్గా వెనుండి గోడ.

'ఓ అమావాసనాడు ఏంటయిందంటే...ఆయన గుడి బట్ట్ ఆయ బయలుదేరాడు. ఎక్కడా ఉలిక్కిపడుతుంది. ఆ ఇంటికి ఈ ఇంటో సొరబడ్డాడు. మాధవయ్య టోపెన్ల కొడుతున్నాడు. పాపం ఆ మనిషమ్మ కూడా నిద్దరలో తోంది.....పిల్లా పీసూ లేసులాగుంది. చూశాడు.. ఆ అప్పు వెళ్ళో అప్పు నా పూసల పట్టిన ఒక్కటుంటే ఒక్క బంగారప్పూస. ఛీ! తెంప బుద్ధెయ్యలే! చేతి కందిన టీపు సాక్షాంతో ఇవతలబడాడు....ఆడేంటో ఓసోళ్లని సూస్తే అప్పుడప్పుడు దొంగిలాడ బుద్ధె య్యేది.....'

కోటయ్య ఏవేవో తలుచుకుంటూ ఇంజనీరుగారి భవనం వెనకవైపుకు వచ్చాడు. పొట్టి కంచె. చెట్ల గుబురుల్లోంచి వెలుతురు కనిపిస్తాంది.

'బాతురూంలో లైటింకా ఆర్పలేదే—ఏటి ఇశే షం?' అనుకున్నాడు.

దభాలున శబ్దం వినిపించి ఉలిక్కిపడి ధ్వనివచ్చిన దిక్కు చూశాడు కోటయ్య. చెట్ల నీడల్లో ఏదో అస్పష్టా కారం. 'ఎవడు సెప్మా?'

కోటయ్య గుబుక్కున కంచె దాటేశాడు.

"ఎవడో గుంటడే!" అని గొణుక్కున్నాడు ఆ ఆకారాన్ని సమీపిస్తూ.

కోటయ్యను చూసి గుండె జారవేసుకున్నాడు ఆ దొంగ అబ్బాయి. చెప్పబోదే వెనక నక్కబోయాడు. కాని కుపెట్టే వచ్చిన కోటయ్య పలకరించనే పలక రించాడు.

"ఏడకిరా బోతుంట?" అని అడిగాడు గుసగుసగా.

ఆ కుర్రాడు నిలువెల్లా వణికిపోయాడు. ఒళ్ళంతా చెమటలు పట్టాయి.

"ఇక్కడే....ఇక్కడే మా గుడిసుంది. ఈ దారెంట ఎల్తే ఒస్తాది" అన్నాడు మాటలు తడబడుతూ.

ఆ అబ్బాయి వణికిపోతుంటే కార్తీకమాసపు చలికి వణుకుతున్నా డనుకున్నాడు కోటయ్య. ఆ కుర్రాడు చెమటలు కారుస్తున్నప్పుడు అది వైశాఖమాసం అయి ఉంటుంది అన్నట్టుని సరిపెట్టుకున్నాడు. తప్పు చెయ్య బోయేవాడికి కాలాల నిమిత్తం లేకుండా వణుకూ, వేడీ అనిపిస్తాయని కోటయ్యకు తెలియా చెప్పుకోలేడు.

"ఒరేయ్! అదృష్టవంతుడు." ఏదో ఒక సిరి ఉండా లన్నట్టు అన్నాడు కోటయ్య. "ఎప్పుడు దొంగతనాని కొచ్చినా ఎక్కువున్నావ్? దొడ్లో లైటుంటే....ఇప్పు డెల్లావంటే ఎక్కావ్! అయి ఏమ, సెప్పు..."

కుర్రాడు గుండె కూడదీసుకోలేకపోయాడు. కోటయ్య తనలోపలు అటునుంచి దొడ్డిదొవికి లాక్కుపోయి, ఇద్దరూ నడుస్తుండగా, "నీ పేరేంటి?" అని అడి గాడు నెమ్మదిగా, దీనంగా.

"రాముడు!" హీన స్వరంతో చెప్పాడు ఆ కుర్రాడు.

"ఎక్కడున్నా ఏమున్నా దొంగిలాడావా?" అడిగాడు మహానందం పట్టని కుతూహలంతో.

"లేదింకా...ఇదే మొదలు."

"ఆ!" ఆశ్చర్యపోయాడు కోటయ్య. తన చిరు ప్రాయమూ, చిలిపితనమూ, దుడుకు స్వభావమూ, దురుసుబుద్ధీ అన్నీ గిరగిరా కాలచక్రపు వేగంలాగే తిరిగి జ్ఞాపకం వచ్చాయి. ఒక సినిమారీలులాంటిది ఆయాసం తోనో, ఆవేదనతోనో గుండెల్లోనే ఒదిగిపోయింది అతి కఠిన మనస్కుడైన అతని అధర నాసికాగ్రాలకి రావడం ఇష్టం కానట్టు.

"ఎందుకోసం దొంగతనానికొచ్చా వివాల?" సహాను భూతి పొందుతూ అడిగాడు స్వానుభవం నేర్పిన పాఠాలు గుర్తుకు వచ్చి.

"ఉట్టి నే..."

నిరుత్సాహపడ్డాడు కోటయ్య. తను చిన్నప్పుడు ఉట్టినే దొంగదారి అవలంబించలేదు. కారణంలేని చెడ్డ పని, కోటయ్య స్వభావానికి సరిపడనిది కాబట్టి బాధ పెడుతుంది. దొంగలు కూడా మంచివాళ్ళనీ, విధిలేక దొంగలాడతారనీ అతని భావన.

"పేరు బీదోళ్లే కదూ?" ప్రశ్నించాడు.

"అవును" అన్నాడు రాముడు.

కొంచెం సంతృప్తి కలిగింది కోటయ్యకు. "నే నెవరో తెలుసా?"

'ఎవరు?' అన్నట్టు చూశాడు రాముడు.

"కోటయ్యని. గజదొంగ కోటయ్యని!"

హడలిపోయాడు రాముడు. దొంగ తియ్యబోయాడు అప్పటికప్పుడే. అది ముందే ఊహించిన కోటయ్య చటుక్కున కుర్రాడి రెక్క పుచ్చుకున్నాడు.

"ఓరా వెధవా! కొన్నాళ్ళకి నిన్ను సూసి మనుసు లిట్టాగే పరిగెడతారు. నే నొకటి సెప్తా, వింటావా?"

అలాగేనని తల ఆడించాడు రాముడు. సన్నగా వణుకు తున్నాడు.

"నువ్వింకా సిన్న కుర్రోడివి. ఇప్పుడప్పుడే దొంగ తనానికి బయల్దేరకు. ఇంకా పదేళ్ళదాకా ఆ వృత్తి జోలికి పోకు. ఇగో, ఈ పది రూకలూ పుచ్చుకుని నీకాడ ఉంచుకో. పో, జాగర్తగా పో— ఇంత రాత్రివాడ ఎవరి కంటబడ్డా పట్నం తే ఆ పది రూకలూ ఎక్కడో కొట్టుకొచ్చా వంటుంటారు."

కోటయ్య నడుం కట్టు గుడ్డ మడి విప్పడం, జాగ్రత్తగా ఆ మడతల్లోంచి నోట్లు కట్ట పైకి తియ్యడం, పవిత్రంగా లెక్కించి అందులోంచి పది రూపాయల కాగితాలు పట్టుకోవడం అంతా విచిత్రంగా చూస్తూ నిలబడ్డ రాముడు, అతనిచ్చిన పది రూపాయలూ పుచ్చుకుని మెల్లిగా నడుస్తూ వెళ్ళి పోయాడు. "జాగ్రత్తరా అబ్బీ" అని చెప్తూనే అరిచి ఎందుకో కొంచెం హాయిగా ఊపిరి పీల్చు కున్నాడు కోటయ్య.

మరొక దారిమలుపుకి నడక సాగించాడు. వెన్నెల తెల్లగా చల్లగా కాస్తాంది. కార్తీక మాసం కావటాన చిరుచలికి వెరిచి కుటుంబీకులు వాకిళ్ళు విడిచి అంత ర్యాగాల్లో నివసిస్తున్నారు.

వెళ్ళగా వెళ్ళగా ఓ కోవెల అడ్డుపడింది కోటయ్యకు. అక్కడి అలజడి చూశాక ఆ రోజు కార్తీక పౌర్ణమి అన్న మాట గుర్తొచ్చింది. కోవెల గోపురపు ధవళకాంతి వెన్నెలసాహచర్యంలో ద్విగుణీకృతమౌతున్నది. అందులో ఉండేది ఏ దేవుడో తెలియకపోయినా ఒక దండం పెట్టాడు. పెట్టిన తరవాత ఓ గడియ అక్కడ గడపడానికి నిశ్చయించుకుని లోపలికి నడిచాడు కోటయ్య. కళంకరహితమైన వెన్నెల అతని అవినీతికి అంతరాయంగా నిలిచింది.

ప్రాంగణంలో ఎడమవైపు ఉన్న బావికి అల్లంత దూరాన ఒక విశాలమైన అరుగుమీద, వెన్నెల అడ్డు లేకుండా ప్రసరించే చోటున పూజారి చుట్టూ పలు గురు భక్తప్రవరులు గుమిగూడి ఉన్నారు. పూజారి పురాణగాథలు చెబుతున్నాడు. మధ్యమధ్య పిట్టకథలు చొప్పిస్తున్నాడు.

"ఏటి, శాస్తుర్లూ, ఏటా కథ?" కాస్త ఎడంగా కూచోబోతూ అడిగాడు కోటయ్య.

తెల్లని కార్తీక కౌముది కోటయ్య నల్లని దేహంమీద పడి ప్రతిబింబిస్తున్న దనటానికి సందేహంలేదు.

పూజారి మాధవశాస్త్రి రెండు క్షణాలు రెప్ప వాల్చకుండా కోటయ్యవంకే చూసి పోల్చుకున్నాడు గజ దొంగల జాబితాలోవాడేనని. వణికాడు. పసిగాడు. ముఖరేఖలు చూచి అంతు కనుక్కునే సామర్థ్యం బాగా ఉంది మాధవయ్యకు. దానికి తోడు చమత్కారి కూడా. ఏవేవో గుణించుకుని ఆగంతుకుడు దొంగేనని నిర్ధారించు కున్నాడు. కోటయ్య రాక మాధవయ్యనుతప్ప ఇతరు లెవ్వరిని ఇబ్బంది పెట్టలేదు. అందరూ మామూలుగా ఉన్నారు. మాధవయ్య కాస్త మృదువుగా పలకరించి తన ధోరణిలో పడ్డాడు.

పార్వతీ కళ్యాణంలో ఈశ్వరుడు మారువేషంలో వచ్చిన ఘట్టం. ఆ ఘట్టానికి అనుబంధించినట్టు, పిట్టకథ ఎలాగో సృష్టించాడు మాధవయ్య. తరవాత దానికి సంబంధించినట్టు మాట్లాడటం మొదలు పెట్టాడు. వినేవాళ్ళకు అసందర్భంగా తోచినా ఊరు కున్నారు. కోటయ్య కేవలం మాధవయ్య మాటలు మాత్రమే వింటున్నాడు. భావాలు, భావ గుంభనలు అతని బుర్రకు అందడంలేదు. తన ఆలోచన తనది.

"పార్వతి ఇష్టపడినా అంత ఆగ్రహించిందంటే అర్థం లేదూ మరి? దొంగముండా వాళ్ళతో నిండిఉంది ఈ ప్రపంచం. జగన్మాతే భగవంతుణ్ణి పోల్చుకోలేక పోయిందంటే మరి ఆశ్చర్యం లేదు...." మాధవయ్య చెప్పుకుపోతున్నాడు.

"దొంగ" అనే పదం చెవిని పడేసరికి ఉలిక్కిపడి

**పి. రామలక్ష్మి**

## ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# పరాభవ దీపావళి కథల పోటీ

## 2,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే పరాభవ దీపావళి సందర్భంలోనూ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

విశ్వావసు దీపావళికి నిర్వహించిన కథల పోటీలో 2,000 రూపాయల బహుమతులు ఇచ్చాము. రచయితలకు, రచయిత్రులకు ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది దీపావళి పోటీకి 2,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

రచయితలు, రచయిత్రులు ఈ అవకాశం వినియోగించుకొంటారని, పాఠకులకు ఉత్తమమైన కథలు అందజేయాలనే మా ఆశయం విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని కోరుతున్నాము.

**మొదటి బహుమతి : 1,000**
**రెండవ బహుమతి : 700**
**మూడవ బహుమతి : 500**

**రెండు కన్సొలేషన్ బహుమతులు: చెరొక 150**

దీపావళి కథల పోటీ నిబంధనలు :

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన ఫుల్‌స్కేపు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒక వక్కన వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీ' అని స్పష్టంగా వ్రాయాలి.
7. పోటీకి పంపిన కథలు ఏ సందర్భంలోనూ తిప్పి పంపబడవు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు–2' కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

**పరాభవ దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేర వలసిన ఆఖరి తేది | 1966 ఆగస్టు 31**

# దొంగలో దొంగ

చెవులు రిక్కించాడు కోటయ్య. పైన పడితే పదుగుర్ని అవలీలగా పడగొట్టెయ్యగలిగే కోటయ్యకి ఎవర్నా తొలుస్తారేమోనన్న భయం ఎప్పుడూ లేదు.

కాని మాధవయ్య మాటలు బాణాల్లా కర్ణ రంధ్రాల్లోకి దూసుకుపోతున్నాయి.

“అసలు దొంగతనం అనేది మనిషిలో అనేక రకాల ఉన్న కఠినత్వానికి ప్రత్యక్ష రూపం. జారు డంతవాడో చోరు డంతవాడు. అందుకే దొంగకు నరక దర్శనం తప్పదని ప్రాచీన గ్రంథాల్లో పెద్దలు లిఖించి ఉన్నారు. దొంగ నల్లగా భయంకరంగా ఉంటాడని, క్రూరమైన చూపులు చూస్తాడని, కటువుగా మాట్లాడతాడని పసితనం నుంచీ వింటున్నాం. ఊహించు కుంటున్నాం. అనుమానపడుతున్నాం. కాని నిజానికి దొంగలు తెల్లగా అందంగా, ప్రసన్నంగా కూడా ఉండవచ్చు. మరి అలా వస్తే తెలుసుకోగలమా? గుణం!—గుణం నల్లని దన్నమాట! ఆ నల్ల స్వభావాన్నే వాడి శరీరానికి పూస్తున్నాం. అందుచేత దొంగ రూపాధిక్యం మన కళ్ళకు మనకగా తప్ప మరో విధంగా గోచరించదు....”

ఒకవంక మాధవయ్య ప్రసంగం బాధిస్తున్నా పట్టుదలగా చెవిని పడిన మేక సృష్టానికి చేరుతాడు కోటయ్య. కాని, ప్రాణానికి అడ్డుపడ్డప్పటికీ మాధవశాస్త్రి వ్యాఖ్యానం నిరవధికంగా కోటయ్య కర్ణేంద్రియాలదాకా వస్తున్నది.

కోటయ్య ఆవరించమ ముందేసరికి మాధవయ్య ఇట్లా చెబుతున్నాడు : “దొంగతనం కొన్ని పెద్ద తప్పుల్లో ఒకటి ఎందుకయిందంటే దానికి చాలా కారణాలున్నాయి. దొంగ స్వార్థ పరుడు. జాలి లేనివాడు. క్రూరకృత్యాభిలాషి. హత్యాభిలాషి. పిలుపునా చిక్కి చూస్తే దొంగలో కనిపించేది స్వార్థం. అణువణువునా స్వార్థమే తప్ప దయ, జాలి, ప్రేమ, అనురాగం ఇవి ఏ కోశానా ఉండవు. పూర్వ జన్మలో మహా పాపం చేసి ఉంటే ఈ జన్మలో దొంగ! ఈ జన్మలో ఈ పాపానికి ప్రాయశ్చిత్తం దాన్ని ఇక మానటమే. అది అసాధారణం కనక ఘోర నరకం తప్పదు...”

కోటయ్య వినలేక లేచి నిలబడ్డాడు. తానే మరి గట్టిగా నైతే ఆ పూజారిపైన వ్యాసంగ్రంథమంతా చేసి వాడు.

కోటయ్య ప్రహరీగోడదాటి రెండడుగులు వేసిన తరవాత, “ఇక కథ మన ముఖ్య కథ ఆరంభిద్దాం” అంటున్న మాధవయ్య గొంతుక వినిపించింది.

కోటయ్య నడకకు అంతులేకుండా పోయింది. నడిచి నడిచి ఒక పాడుపడ్డ దేవళాన్ని చేరాడు. చెట్ల గుబురుల్లో ఆ ప్రదేశం చిట్టడివిలా ఉంది. దేవాలయానికి ఎదురుగా విరిగిన ధ్వజస్తంభం ఆనుకుని కూచున్నాడు.

శిథిలాలయం ఏ పూజారికీ అక్కరలేదు. కాని దాని జీవకళ దానికి ఉంటుంది. శిల్పంలోనే కాదు, శిలలో కూడా దేవుడుంటాడు అన్న సత్యాన్ని చందమామ చాటుతున్నాడు.

కోటయ్య స్తంభానికి జేర్లబడి విసిగి లాడుతున్న

తను పిల్లటి ఛాయ చూసుకున్నాడు. నిటారిగా ఆకాశం వేపు చూశాడు. "నీకు జాలిలేదు: దయలేదు: ప్రేమలేదు" అని పూజారి గట్టిగా అరుస్తున్నట్టు వినిపించింది. రంపపు కోతలా ఉంది ఆ బాధ. "నువ్వు మనిషివి కావు" అని ఎవరో అస్పష్టంగా వ్యథ.

వెర్రిగా ఏదేదో తలపోస్తూ ఆకాశంవైపే, వెన్నెలవైపే చూస్తున్నాడు కోటయ్య.

వెండిలా తెల్లగా ఉంది గగనం. బంగారపు ముద్దలా కలలు కురిపిస్తున్నాడు చంద్రుడు.

'ఈ ఆకాశం అంతా వెండి అయిపోతే, ఈ కుండపు చందమామ బంగారపు తునకలు వెన్నెలలా కురిపిస్తే నేను దొంగ నయ్యేవాణ్ణా?' అన్న భావం ఆ దొంగ హృదయంలో దోబూచులాడి అస్పష్టంగా అణగారి పోయింది.

'పూజారి అన్నట్టు నాకు నిజంగా జాలి లేదా? దొంగ లెవరికీ జాలి ఉండదా?' అని ప్రశ్నించుకున్నాడు కోటయ్య. చటుక్కున రాముడు గుర్తుకు వచ్చాడు. 'వాడూ కొన్నాళ్ళకి ఇలా తయారవుతాడు. వాడి గుండె జాలికి ఆమడ దూరం వెళ్ళిపోతుంది. కఠినాత్ముడైపోతాడు. కసాయివాడైపోతాడు'

'అబ్బ!' అనుకుంటూ రాముణ్ణి గురించే ఆలోచిస్తూ చలనం లేకుండా కూర్చుండిపోయాడు. క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గడియలుగా, గడియలు గంటలుగా మారుతున్నాయి.

హఠాత్తుగా తలపులలోనించి మెలకువ వచ్చింది కోటయ్యకు. 'ఛ. ఏమిటీ బేలతనం నాకు?' అనుకున్నాడు ఎదలో ఆవరించి బలంగా హత్తుకున్న ఏదో నైరాశ్యాన్ని తొలగించలేని స్థితిలోనే.

'రాముడే మవుతాడు నాకు? వాణ్ణి గురించి ఆలోచించే అవసరమేంటి నాకు? ఛస్—ఆడిమీద నాకీ వెర్రి జాలేంటి?—'

'జాలి!' తనలో తనే మళ్ళీ ఉచ్చరించుకుని ఉలిక్కిపడ్డాడు కోటయ్య. ఆశ్చర్యపోయాడు.

"దొంగకి జాలి ఉండదు; ప్రేమ ఉండదు; వాడిది గుండెకాదు— కటిక గుండ్రాయి!" పూజారి మాధవయ్య కంఠం తారస్థాయిలో వినిపించింది ఒక్కసారి.

'మరి నా కీ జాలేమి?' అని గట్టిగా ప్రశ్నించుకున్నాడు మనస్సులో. 'అయితే పూజారి మాధవయ్య మాట అబద్ధమయి ఉండాలి' అని బుర్ర గీరుకున్నాడు ఏదీ నిర్ధారించుకోలేని పసివాడిలా.

'రాముణ్ణి పిలిచి దొంగతనం ఇప్పుడు చెయ్యొద్దని ఎందుకు చెప్పాల తను? ఆడికి ఒట్టి పున్నేనికి పది రూపాయ లెందు కిచ్చినాడు తను? జాలి లేకుంటే తమాసాగ ఇయ్యగల్డా? అయితే ఆ జాలెందుకు? ఇంత చిన్నతనంలో దొంగతనాని కెడితే మెలుకువలు తెలీక పట్టుపడిపోతాడని గదా! అమావాసేటో, పున్నమేటో తెలీని వసోడు అని గదా! పది రూపాయలు, వెర్రిమొగం ఏదన్నా కొనుక్కుంటాడని గాదా ఇచ్చాడు...

'పూజారికి తెలీకపోయుండాలి! అవును. ఒకరి మనసొకరి కెట్టా తెలుస్తది? దొంగ అందరొళ్ళాటే అనుకుంటుండాడు మాదవయ్య. నా గుండెలో కూడా జాలుందని ఆడి కెట్టా తెలుస్తాదిలే! ఆడొక వెర్రోడు! ఒకనాడు ఆడింట్లో జొరబడి కూడా తను టీలు పళ్లెంతోనే ఊరుకున్నాడు.'

ఒళ్ళు విరుచుకుని లేచి నిలబడ్డాడు కోటయ్య. తృప్తిగా గాలి పీల్చుకున్నాడు. 'నా గుండెలో జాలి దొంగలా దాగుందని మాదవయ్యకి తెలీదు' అని మరొక్కసారి అనుకున్నాడు.

నిశ్శబ్దంగా ఉన్న ఆ చిట్టడివిని చూసి భయపడ్డాడు. సంఘంలో జీవించాలనిపించింది. ఎందుకో మనస్సుకూ శరీరానికీ హాయిగా ఉంది. అది మంచితనంలోని మాధుర్యమని అర్థం చేసుకోకుండానే కోటయ్య నడవసాగేడు ఊరువైపు. ★

# కవితా!

## ఎ. ఎస్. ప్రసాద్

దివారాత్రుల పట్టుచీరలపై
సంధ్యోదయాల జరీ అంచులతో
మంచులాటి చల్లని కంచుకంపై
వెన్నెల జిలుగుల సొగసులతో

నా గుండెల్లో నవగీతం
నవభావం నింపిన ఓ కవితా!
నీ మృదువీక్షణ కటాక్షంకోసం
నీ చిరునవ్వుల లాస్యం కోసం
హృదయాంతరాళం పొంగే వేళలో
విధిగా మరి మరి కలవరిస్తాను.

మతిమెత్తని అధరయుగళిపై
పున్నమివెన్నెల ధవళకాంతులతో
అందమైన కనుల రెప్పలపై
తియ్యని భావాల బరువులతో
నా హృదయ సింహాసనం
అలంకరించిన ఓ కవితా!

నడిరేయి ఓ రాతిరి
నీ పూజకు సిద్ధపడి
నీవు చెప్పని భావంకోసం
పిచ్చిగా నాలో వెతుక్కుంటాను,

పూల రేకుల శయ్యలపై
సుగంధాల స్వప్నాలు చిమ్ముకుంటూ,
బాల భానుని కాంతులపై
బ్రతుకుగీతం వ్రాసుకుంటూ.

వలపు గుండెల తేలియాడే
పాల వెన్నెలా! ఓ కవితా!
బ్రతుకులో బరువుగా కలత రగిలి
మదిలో నింపిన పైడి కల పగిలి
ఆందోళన కళ్లెం తెంచుకున్నప్పుడు
మెల్లగా నీ ఒడిలోకి జారిపోతాను!